## పాత పాల్వంచలో వైభవంగా శ్రీ విజయశాంభవి అమ్మవారి దివ్యప్రతిష్ఠా మహోత్సవం



2


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

గురువారం 29 ఆగష్టు 2024 తెలంగాణరాష్ట్రప్రభుత్వగుర్తింపుపొందిన మీడియా సంస్థ


# సామాజిక న్యాయానికి.. సామూహిక వివాహాలు తార్కాణం





- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సామాజిక న్యాయానికి, సమానత్వ విలువలకు సామూహిక వివాహాలు ఒక తార్కానంగా నిలుస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. బుధవారం ఆయన కేరళ రాష్ట్రంలో అలప్పుజ నియోజకవర్గంలోని

## అంబేడ్కర్ వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులు

4



## విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం



3




# సామాజిక న్యాయానికి.. సామూహిక వివాహాలు తార్కాణం

(మొదటిపేజీ తరువాయి..)

ఓ చిర.. పరబ్రహ్మ దేవాల యంలో జరిగిన సామూహిక వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఆహ్వానం, సూచన మేరకు డిప్యూటీ సీఎం కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం లో కేరళ రెవెన్యూ శాఖ మంత్రి కె .రాజన్, పశుసంవర్ధక శాఖ మంత్రి మని, ఎమ్మెల్యే రమేష్ చెన్నితల తదితరులు పాల్గొన్నారు. ఓచిరా పరబ్రహ్మ ఆలయంలో ఈరోజు సామూహిక వివాహాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేను హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామిగా చేయడం ద్వారా ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాత్రమే భాగం కావడం లేదన్నారు. సమైక్యతకు,పురోగామి భావనలకు ... సామాజిక, ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్ర బిందువుగా నిలిచిన ఓచిర పరబ్రహ్మ ఒక ఆలయం మనకు అందించినటువంటి స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొంటున్నామని నాకు అనిపిస్తుంది అన్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఈ ఆలయము నిర్వహిస్తున్నటువంటి సామూహిక వివాహాలు మన సమాజంలో సమానత్వం కోసం జరిగిన అనేక ఉద్యమాలను గుర్తుకు తెస్తుంది. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడినటువంటి వర్గాలకు గౌరవంగా.. ఎలాంటి ఆర్థిక పరిస్థితులు గుర్తుకు రాకుండా వారి వివాహాలు జరిగే అవకాశాన్ని ఈ ఆలయం కల్పిస్తుందని తెలిపారు. నిజంగా ఈ ఆలయ నిర్వాహకులను ఈ సందర్భంగా నేను ప్రశంసిస్తున్నాను. ఆ రకంగా వీరు సమాజం పట్ల ఉన్న దాతృత్వాన్ని, ప్రేమను బాధ్యతను ప్రదర్శిస్తున్నారు అని తెలిపారు . కేరళలోని ఆలయాలు విభిన్న లక్షణాలతో కూడుకున్నాయి,ఈ ఓచిరా పరబ్రహ్మ ఆలయం కూడా ఆ కోవలోకి వస్తుందన్నారు. కేరళ ఆలయాలు సామాజిక మార్పునకు సంకేతాలుగా నిలుస్తున్నాయి. సమానత్వానికి,ఆర్థిక చైతన్యానికి, సామాజిక మార్పుకు కేరళ ఆలయాలు అద్భుత ప్రతీకలుగా భాసిల్లుతున్నాయి అన్నారు. కేరళకు సంబంధించిన మహనీయుల్లో శ్రీ నారాయణ గురు, అయ్యం కాళీ వంటి అద్భుతమైన సంస్కర్తలు చేసిన అవిరళ కృషి ద్వారా సామాజిక న్యాయభావనకు పెద్దపీట వేశాయి. తెలంగాణ నుంచి వచ్చిన నాయకుడిగా కేరళలో నేను చూస్తున్న సంస్కరణ..పురోగామి భావాలు కేరళ సాంప్రదాయాలతో సరిగ్గా సరిపోలుతాయి అని చెప్పగలను అన్నారు.

# శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు అందులో భాగంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల-వెంకటకోటయ్య ల కుమార్తె వివాహం బుధవారం సాయంత్రం జరగనుండగా వారి నివాసానికి వెళ్లిన నామ నాగేశ్వరరావు వారి సతీమణి నామ చిన్నమ్మ పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలానే అక్కడ నుండి యస్.ఆర్ గార్డెన్స్ నందు జరుగుతున్న మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం గారి మనువడు వెంకటసాయి అఖిల్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హోటల్ యస్ పార్క్ నందు జరుగుతున్న వడ్లమూడి వెంకట్రావు, మాలతిల కుమార్తె అభినయ వివాహ నిశ్చితార్థ వేడుక కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, అడ్వకేట్ పోట్ల మాధవరావు, కోలేటి ప్రభాకర్ రావు, నామ రామారావు, నామ సుధాకర్, రావూరి కోటేశ్వరరావు, రావూరి మాధవరావు , ఉన్నం అప్పారావు , నన్నక నాని , బిఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీధర్, గుడిబోయిన దర్గయ్య, శంకర్, కూరపాటి నరేందర్, మల్లేడు కృష్ణయ్య గౌర్రాజు శంకర్రావు, మోరంపూడి ప్రసాద్, నాగసాయి, నగేష్, పిల్లి చిన్ని కృష్ణ, లింగరాజు, దిశ కమిటీ మాజీ సభ్యులు చింతలచెర్వు లక్ష్మి, పార్టీ మహిళా నాయకులు సకీనా, చిత్తారు ఇందుమతి, నామ సేవాసమితి సభ్యులు పాల్వంచ రాజేష్ ,రేగళ్ల కృష్ణప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచలో వైభవంగా శ్రీ విజయశాంభవి అమ్మవారి దివ్యప్రతిష్ఠా మహోత్సవం

- **పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల దంపతులు**

**వనం నాగయ్య, కెరటం న్యూస్**





పాత పాల్వంచలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయశాంభవి అమ్మవారి దేవాలయంలో శ్రీ అమ్మవారి దివ్యప్రతిష్ఠా మహోత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మంగళవాద్యములు, హోమములు, విగ్రహాలకు జలాధివాసము,క్షీరాదివాసము, నీళ్లు, పాలతో అభిషేకాలు నిర్వహించారు. బుధవారం చివరి రోజున శ్రీ విజయశాంభవి అమ్మవారు, గణపతి, జంట నాగులు, పోతురాజు స్వామి, యంత్ర విగ్రహప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహాపూర్ణా హుతి, బలిహరణ, దర్పణం దర్శనము, అమ్మవారి దివ్యదర్శనం వంటి పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ఠా మహోత్సవాలను వేదపండితులు కొడమంచిలి ఫణికుమార్ శర్మ బృందం నిర్వహించారు.

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు**

ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేసారు. అనంతరం 2 వేల మంది భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి వచ్చిన సుమారు 2 వేల మంది భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు కొత్వాల సత్యనారాయణ, పుప్పాల వెంకటేశ్వర్లు (బాబు), ఉత్సవాల నిర్వాహకులు నిమ్మల భద్రయ్య, నిమ్మల మల్లిఖార్జునరావు, అమరాబాదుల సీతారాం, నిమ్మల వెంకట్రావు, బసవరాజుల వెంకన్న, నిమ్మల వీరభద్రం, కొమరరాజుల బ్రహ్మం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు పట్ల మాజీ ఎంపీ నామ హర్షం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత కు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయంపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం న్యాయ వ్యవస్థ పై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచిందని ఆయన వ్యాఖ్యానించారు. సుప్రీం కోర్టులో లాయర్లు రాజకీయ పార్టీల తరపున కాదు, న్యాయసూత్రాల ఆధారంగా వాదిస్తారన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మీద లేనిపోని ఆరోపణలు చేసి, రాజకీయంగా లబ్ది పొందాలని కొందరు ప్రయత్నించినా, సుప్రీం కోర్టు తీసుకున్న ఈ నిర్ణయం సత్యం ఎల్లప్పుడూ గెలుస్తుందని సాక్షాత్కరింపజేసిందని అన్నారు. కొంత ఆలస్యం అయినప్పటికీ, కవిత కు బెయిల్ మంజూరు కావడం సంతోషకరమని, ఆమె తెలంగాణ ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకురాలని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్సీ కవిత గారు సంస్కృతి పరంగా కీలక పాత్ర పోషించారని, బతుకమ్మ పండుగను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయడంలో ఆమె కృషి చేసారని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## కల్వకుంట్ల కవితకి బెయిలు రావడం పట్ల వర్షం వ్యక్తం లింగాల కమల్ రాజ్

**మదిరలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో బైక్ ర్యాలీ**



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుమార్తె ఎంఎల్సి కవితకి భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం బెయిలు మంజూరు చేయడం పట్ల బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హర్షం వ్యక్తం చేశారు. న్యాయం తప్పకుండా గెలుస్తుంది అనే విశ్వాసం తమకి ఉందన్నారు.అక్రమ కేసులతో బిఆర్ఎస్ పార్టీ ని బెదిరించలేరు అని,కేసులు జైళ్లు కొత్త ఏమీ కాదు అని కమల్ రాజు అన్నారు.నిరంతరం తెలంగాణ ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు,రైతు నాయకులు చావా వేణు బాబు, వీరారెడ్డి, పూర్ణచంద్రరావు,జేవీ రెడ్డి, శివాలయం కమిటీ మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, సత్యనారాయణ రెడ్డి, కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ ఇుర్రి బాబు, నాగేశ్వరావు, చిప్పగిరి ప్రసాద్,ఆళ్ల నాగబాబు,వేల్పుల శివ, జగన్నాథ చారి, ఖురేషి, నాగబాబు,నరసింహారావు, కొండ, చీరాల రాంబాబు,వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. 2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు వారి 24వ, వర్ధంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన రామకృష్ణ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆనాడు చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి చ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధి బృందం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన చేసిందని, ఈ పర్యటనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం చర్చలు జరిపామని వారు ప్రకటించారని, అయితే వారు ప్రపంచ బ్యాంకుతో ఏం చర్చలు జరిపారు? ప్రపంచ బ్యాంకు ఏం సలహాలు ఇచ్చిందో తెలంగాణ ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎందుకంటే ప్రపంచ సాధారణంగా ప్రజలకు ఉచితంగా ఏమీ ఇవ్వవద్దని, పన్నులు విధించండని, సబ్సిడీలు ఎత్తివేయండని సూచనలు చేస్తుందని, అలాంటి సూచనలు ఏమైనా ముఖ్యమంత్రి గారు తీసుకున్నారా? అన్న విషయం తెలియజేయాలన్నారు. 24 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రం, జిల్లా కమిటి సభ్యులు మెరుగు సత్యనారాయణ, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, ఎం.ఎ.జబ్బార్, నాయకులు బోడపట్ల సుదర్శన్, ఎస్.కె.మీరా, కత్తుల అమరావతి, బండారు యాకయ్య, సత్తెనపల్లి శ్రీను, సిపిఐ జిల్లా నాయకులు పోటు కళావతి, శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా నాయకులు పుల్లయ్య, ఆవుల అశోక్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిని అక్రమించి గుడిసెలు వేశారు

**మీడియా సమావేశంలో వేజళ్ల సురేష్ కుమార్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** తన పట్టా భూమిలో గుడిసెలు వేసి తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారని భూ యజమాని వేజళ్ల సురేష్కుమార్ తెలిపారు. కొంత మంది పేదల ముసుగులో స్థానికేతర అరాచక శక్తులను పోగేసి పట్టా భూములు అక్రమిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు బుధవారం చేసిన విలేకరుల సమావేశంలో వెజళ్ల సురేష్ కుమార్ మాట్లాడుతూ.. తాను పోతుల వెంకటేశ్వర్లు, సీతయ్య అనే వ్యక్తుల నుంచి సర్వే నెం. 148లో మూడు ఎకరాల ఎనిమిది కుంటలు, సర్వే నెం.149లో ఐదు ఎకరాలను కొనుగోలు చేశానని చట్టబద్ధంగా లే అవుట్ అనుమతులు తీసుకున్నానని ఇందుకు గాను రూ. 30లక్షలు ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించానని ఆయన తెలిపారు. కొద్ది రోజులుగా భూ దాన్




ల్యాండ్ పేరుతో భూములు అక్రమించిన స్థానికేతరులు దానిని ఒక వ్యాపారంగా మార్చుకుని పక్కనే ఉన్న నా భూమిలో గుడిసెలు వేసి విక్రయిస్తూ తాను అడ్డుకుంటే అసాంఘిక శక్తులతో దాడులు చేయిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు సార్లు నా వాహనాన్ని ధ్వంసం చేశారని చట్ట ప్రకారంగా ఆ భూమిపై అన్ని హక్కులు తనకు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎప్పుడో రద్దయినా భూదాన్ ట్రస్టు బోర్డు పేరుతో ఫోర్జరీ పట్టాలు సృష్టించి పేదల మాటున లక్షలు దోచుకునే కొందరు ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అధికారులు పూర్తి విచారణ చేసి తన భూమికి రక్షణ కల్పించాలని తనపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయస్థాన పరంగా భూమిపై అన్ని హక్కులు నాకే ఉన్నట్లు తీర్పునిచ్చారని ఈ తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఉందని తక్షణం నా పట్టా భూమిలో వేసిన గుడిసెలను తొలగించి నాకు న్యాయం చేయాలని సురేష్కుమార్ కోరారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిన కారణంగా తాను ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయానని ఇకనైనా పోలీస్, రెవెన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో దిరిశాల వెంకటేశ్వరరావు, బండి జయకిషోర్ పాల్గొన్నారు.

# రైతు భరోసా, పంటల బీమా వెంటనే అమలు చేయాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** రైతు భరోసా, సమగ్ర పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడు తూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై 4 మాసా లు అవుతున్నా ప్రభుత్వం ఈ పథకాలు అమలు చేయటంలో విఫలమైందన్నారు. పెట్టుబడులు అందక రైతులు ఆందోళన పడుతున్నారని, పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుంద న్నారు. నరేంద్ర మోడీ ప్రభు త్వం తెచ్చిన కిసాన్ సమ్మాన్ యోజన రైతులకు ఉపయోగపడకపోగా, కంపెనీలకు లాభాలు తెచ్చి పెడుతుందని, తెలంగాణలో సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందిం చాలని ఆయన కోరారు. డెంగ్యూ, మలేరి



యా, విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలకు గ్రామాలే జ్వరాలు, నొప్పులతో కునారిల్లుతున్నాయని, హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి వైద్య సేవలు విస్తృతపరచాలని ప్రభుత్వాన్ని కోరారు.

**సత్తుపల్లిలో సిపిఐ (ఎం) జిల్లా మహాసభలు**

సిపిఐ (ఎం) పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ రెండో వారంలో సత్తుపల్లి పట్టణం లో జరుగుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రకటించారు. జిల్లాలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరచటం, ప్రజా ఉద్య మాల రూపకల్పన ద్వారా ప్రజా పునాదిని పెంచే లక్ష్యంతో ఈ సభల్లో చర్చిస్తామన్నారు. దేశవ్యాపితంగా మహాసభల షెడ్యూల్‌ను పార్టీ కేంద్ర కమిటి ప్రకటించిందన్నారు. వచ్చే సెప్టెంబర్ నెలలో శాఖా మహాసభలు పూర్తి చేయాలని, అక్టోబర్‌లో మండలస్థాయిలో, డిసెంబర్ లోపు జిల్లా మహాసభలు, జనవరి లో రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జరుగుతాయని నున్నా వివరించారు. ప్రభుత్వాలు కుంటి సాకులతో రుణమాఫీని అమలు పరచటంలో కాలయాపన చేస్తుందని విమర్శించారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సెప్టెం బర్ మొదటి వారంలో రుణమాఫీ కోరుతూ పాదయాత్రలు చేయాలని నున్నా పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, చింతలచెర్వు కోటేశ్వరరావు, జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులు

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

డా. బీఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివ ర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ(యూజీ) బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో, పీజీ ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఎస్ఐఎస్సీ, ఎంఎల్ఎస్సీ తదితర డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31వ తేదీలోగా ఆసక్తిగల అభ్యర్థులు ప్రవేశాలు పొందాలని హైదరాబాద్ లోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటి దృశ్య శ్రవణ మాధ్యమం పరిశోధన, అభివృద్ధి కేంద్ర డైరెక్టర్, డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య శ్రీనివాస్ వడ్డాణం, అంబేడ్కర్ ఓపెన్



యూనివర్సిటీ , ఎస్అర్ అండ్ బిజిఎన్ అర్. కళాశాల, ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ డా, వీరన్న, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటి రసాయన శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు లు తెలిపారు. బుధవారం స్థానిక ఎస్.ఆర్. అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలోని అంబేడ్కర్ యూనివర్సిటీ ఖమ్మం ప్రాంతీయ అధ్యయన కేంద్రాన్ని డైరెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ కోఆర్డినేటర్ డా. వీరన్నతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఓపెన్ యూనివర్సిటీ డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య వడ్డాణం శ్రీనివాసరావు మాట్లాడుతూ, రెగ్యులర్ డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులు చేయలేని విద్యార్థులకు, గృహిణులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారులకు, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనుకొనే వారందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 44 సంవత్సరాలుగా అందుబాటులో వుంటు నాణ్యమైన విద్య ను అందిస్తున్నదని తెలిపారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# బైరు కృష్ణకు సీపీఎం నివాళులు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బైరు కృష్ణ అనారోగ్య కారణంగా మృతి చెందారు. బుధవారం బైరు కృష్ణ అంత్యక్రియలకు సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు సిపిఎం



పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు సిపిఎం పార్టీ నాగులవంచ సీనియర్ నాయకులు మునుకుట్ల సుబ్బారావు సిపిఎం పార్టీ చింతకాని మండలం రైతు సంఘం అధ్యక్షులు తోటకూరి వెంకట నరసయ్య గారు సిపిఎం పార్టీ కార్యకర్తలు బైరు కృష్ణ అంతిమయాత్రలో పాల్గొని బైరు కృష్ణ కు విప్లవ జోహార్లు అర్పిస్తూ అంతిమ యాత్రలో పాల్గొన్నారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు పాల్గొన్నారు అంతిమయాత్రలో పాల్గొన్నారు. నాగులవంచ గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు బైరు కృష్ణ అనారోగ్యం తో మృతి చెందగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల నాయకులు తోటకూరి వెంకట నరసయ్య ముని కుంట్ల సుబ్బారావు ఆలస్యం రవి ఎరదేశి గోపాలరావు బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి టిఆర్ఎస్ నాయకులు సిల్వేరు సైదులు తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి...



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ నందు ఒకరోజు దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ దీక్షా కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 30 రోజులపాటు చేసిన దీక్షా కార్యక్రమాలలో ఇప్పటి మంత్రివర్గ మంత్రులు, గౌరవ సీఎం గారు పాల్గొని అధికారంలోకి వచ్చిన 100 రోజులలో క్రమబద్ధీకరణ చేస్తామని స్వయాన అప్పటి టిపిసిసి చీఫ్ ,ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి గారు స్పష్టంగా హామీ ఇచ్చి ఉన్నారు.హామీని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో దశలవారీగా ఉద్యమం చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు గారు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వైవి రావు గారు ,టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ గారు పాల్గొని పూర్తి మద్దతు పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రోడ్డు మీద వెళ్తున్న ర్యాలీని చూసి దగ్గరకు వచ్చి మన సమస్యను తెలుసుకొని గౌరవ డిప్యూటీ సీఎం గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని వింగుల ఉద్యోగస్తులు, నాయకులు సాంబశివరావు ,అనిల్, మల్లిఖార్జున్ ,విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు ,ఇస్మాయిల్ అశోక్ ,భగవాన్ తిరపయ్య ,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన



**ఖమ్మం/పాలేరు, కెరటం న్యూస్ :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహర్ష ఫైనాన్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మమతా రోడ్ లోని కాకతీయ పాఠశాలలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి లో జరిగిన ఆధారపు రమేష్ కుమారుని వివాహానికి, గోళ్ళపాడు గ్రామంలో జరిగిన గార్ల లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. కూసుమంచి మండలంలో జరిగిన కాంపాటి కోటయ్య కుమారుని వివాహ నిశ్చితార్థానికి, పోలంపల్లి ఉప్పలయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. చేగొమ్మలో కొండపర్తి సురేష్ పెదనాన్న దశదిన కర్మలో పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా కుటుంబ నిర్ధారణ కార్యక్రమం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల లోపు తీసుకొని రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ రైతుల కోసం కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండలంలోని ఖమ్మంపాడు రైతు వేదికలో బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి డియన్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఈ షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులందరూ వారి గ్రామాల్లో ఈ కార్యక్రమంలో పాల్గొనగలరని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన చెక్కులను చిలుకూరు, మహాదేవపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, పతేపరపు సంగయ్య, ఐలూరి సత్యనారాయణ రెడ్డి,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు మైలవరపు చక్రి, ఎటికల కృష్ణారెడ్డి, రావిరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దక్షణాది రాష్ట్రాలలో జాతీయ రైతు నాయకుల పర్యటన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** తమిళనాడు రాష్ట్రం తిరుచ్చి, పుదుచ్చేరీ కేంద్రపాలిత ప్రాంతం కాలైకర్ పట్టణంలో నిన్న నేడు నిర్వహించబడిన రైతు మహా పంచాయత్‌లలో కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చ బీజేపీ కార్పొరేట్ సంస్థలకు ఈ దేశ వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టేందుకు కుట్రలు జరుపుతుందని దానిలో బాగమే 3 రైతు వ్యతిరేక నల్ల చట్టా లని ఈ దేశ రైతాంగం గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని తాము పండించిన పంటలకు ప్రకటించే మద్దతు ధరలకు చట్ట భద్రత కల్పించాలని మాత్రమే, దీనికోసం సుదీర్ఘ కాలం గా జరుగుతున్న రైతు పోరాటాలను అణిచి వేసే ప్రయత్నాలు తప్ప సమస్యలను



పరిష్కరించేందుకు ముందుకు రావడం లేదని నాయకులు ప్రధాని మోదీ ని దుయ్య బట్టారు. గత పార్లమెంట్ ఎన్నికలలో రైతు ఉద్యమం జరిగిన ప్రాంతాల పరిధిలో బీజేపీ ఘోరంగా ఓడి పోయిందని మోదీ పదే పదే ప్రకటించిన అబుకీ బార్ చార్ సౌ మంఫీస్ పగటి కలగా మారిందని ఎద్దేవా చేశారు. హర్యాన, మహారాష్ట్ర లలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో రైతుల పోరాట దెబ్బను బీజేపీకి రుచి చూపించబోతున్నామని ప్రకటించారు దానిలో భాగంగా సెప్టెంబరు 15 హర్యానాలో వేలాది మంది రైతులను సమీకరించి రైతు మహా పంచాయత్ నిర్వహిస్తామని అలాగే మహారాష్ట్ర లో కూడా రైతు ర్యాలి నిర్వహించి రైతుల సత్తా చూపిస్తామని తెలిపారు. ఈ రైతు ర్యాలీలకు సంఘీభావంగా దక్షణాది రాష్ట్రల నుండి రైతులు రావాలని కోరారు రెండు రాష్ట్రాలలో రైతులను పోరాటానికి సంఘటిత పరిచి సమీకరించే పర్యటనలో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు లక్వీందర్ సింగు (హర్యానా),అమర్జిత్ సింగ్(పంజాబ్), శాంతకుమార్(కర్ణాటక), నల్లమల వెంకటేశ్వరరావు (తెలంగాణ ),పాండ్యన్ (తమిళనాడు ),బిజ్జు(కేరళ ),సుధ (పుదుచ్చేరి ) తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పారిశుధ్యం-మన అందరి లక్ష్యం

■ **డా. పృథ్వి రాజ్ నాయక్**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండల పరిధిలో పిహెచ్‌సి దెందుకూరులో ఖమ్మంపాడు గ్రామంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు ఆదేశాలు మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంతం ల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలకు ఆరోగ్య సూత్రాలు తెలియపరిస్తూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే విషయం మీద ఖమ్మంపాడు గ్రామంలో గత 15 రోజులు నుండి ఇంటింటికి ఆరోగ్య సిబ్బంది తిరుగుతూ సీజనల్ వ్యాదులు ప్రభలకుండా పలు ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టారు.మసీద్




రోడ్ బీసీ కాలనీ ఎస్సి కాలనీ హెల్త్ క్యాంపు లు నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ నిల్వ నీరు లేకుండా చేసుకోవాలి అని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలి అని మలేరియా, డెంగీ చికెన్ గున్యా మెదడువాపు, టైఫాయిడ్, ఇతర వైరల్ ఫెవర్స్ సోకకుండా పలు జాగ్రత్త లు పాటించాలి అని పారా మెడికల్ సిబ్బంది తెలుపుతూ వైద్యశిబిరంలో చిరువ్యాదులకూ చికిత్స చేసి తగిన మందులు ఇస్తున్నారు. వెలుగు సమాఖ్య గ్రూప్‌లను ఐకేపీ సిబ్బంది ద్వారా సమకూర్చి లంకా కొండయ్య బృందం ద్వారా డెంగీ, మలేరియా వ్యాదులపై కళాజాత ద్వారా ప్రచారం చేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సి హెచ్ ఒ వి వెంకటేశ్వర్లు హెచ్ఇఓ సనప గోవింద్ హెచ్వి సరోజినీ దేవి ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య హెచ్ఎస్ సుబ్బలక్ష్మి ఎఎన్ఎమ్ లు భారతి నాగమణి హెల్త్ అసిస్టెంట్ గుర్రం శ్రీనివాస్ జిపి సెక్రటరీ పవన్ ఎంపీడబ్ల్యూ సైదులు మాణిక్యం తిరుపతమ్మ జక్రయ్య ఐకేపీ సిబ్బంది కోటిరెడ్డి రమాదేవి లక్ష్మి అంగన్వాడీ ముప్వ పద్మజ ఆశ కార్యకర్తలు నాగూర్ బీ నాగమణి తదితరులు పాల్గొన్నారు. జిపి సిబ్బందిచే తయారు చేసిన మడ్డి ఆయిల్ బల్స్ నిల్వనీటి గుంటల్లో వేస్తున్నారు.

## స్నేహానికన్న మిన్న లోకాన లేదు..

■ **అనారోగ్యంతో మృతి చెందిన బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..**



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** లోకంలో స్నేహానికి ఉన్న విలువ మాటల్లో చెప్పలేనిది ఒకరికి ఒకరు తోడుగా నీడగా ఉండే స్వచ్ఛమైన స్నేహాలు ఎన్నో అలాంటి సంఘటనే గార్ల మండల కేంద్రంలో చోటు చేసుకుంది గార్ల మండల కేంద్రంలోని జీవంజీపల్లి లో అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన గార్ల జీవంజిపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది జంజాల యాదగిరి కుటుంబానికి బాల్య మిత్రులు బుధవారం ఆర్థిక సహాయం చేశారు. న్యాయవాది వృత్తిలో ఉన్న ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురై రెండు రోజుల పాటు ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. యాదగిరి కుటుంబానికి అండగా నిలవాలనే సదుద్దేశంతో మృతుడు యాదగిరి తో చిన్ననాటి నుండి విద్యాభ్యాసం చేసిన బాల్య మిత్రులు తమ వంతు సహాయం ముప్పై ఐదు వేల రూపాయలను కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, షేక్ బుడాన్, మాచర్ల సుందర్ కుమార్, సూత్రపు శ్రీనివాస్, మల్లోజు శ్రీనివాస్, చింతల శ్రీనివాస్,గుడెపు రాము, గుగులోతు భద్రు నాయక్, లక్ష్మారెడ్డి, అక్కి ఉప్పలయ్య, అలవాల వీరన్న, తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన యాదగిరి బాల్య మిత్ర బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సమస్యలపై ముల్కనూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి

**-ముల్కనూరు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన..**



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని ముల్కనూరు పంచాయితీలోని బుడగ జంగాల కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరించా లని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ముల్కనూరు, జంగాల పల్లి కాలనీ లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపియం అధ్వర్యంలో బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామం మధ్యలో డంపింగ్ యార్డ్ పెట్టడం వలన చెత్త దుర్గంధం వ్యాపిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని ఆవేదన వెలబుచ్చారు.గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణం చేపట్టినప్పటికీ శవాలను కాల్చడా నికి మాత్రమే అవకాశం ఉందని, శవాలను పూడ్చేం దుకు అవకాశం లేకపోవడంతో వలన పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గ్రామంలో దోమల మందు పిచికారి చేయకపోవడం వలన దోమలు స్త్వైర్య విహారం చేస్తుండటం తో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో సిసి రోడ్లు నిర్మించాలని, డ్రైనేజీ లలో పూడికతీత పనులు చేపట్టి, శానిటేషన్ పనులు వీధి లైట్లు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణకు అందించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు వి.పి.వెంకటేశ్వర్లు, సాయిరాం,మారయ్య,కోటమ్మ, కేటీఆర్, సమ్మయ్య, వీరన్న, రాములు, రాంబాబు, కొండయ్య, వెంకటేష్,రవీందర్, సిహెచ్. కొండయ్య తదితరులు ఉన్నారు.